

# ముందుచూపు.

సంస్థ పేరు: COVID-19 : భారతీయ వైజ్ఞానికుల ప్రతిస్పందన
ఓ స్వచ్ఛంద సమూహం

IndiSciCovid

https://indscicov.in/





Indian Scientists' Response to COVID-19

తన మామగారి అస్వస్థత గూర్చి ఆందోళన చెందుతుంది ప్రేమ. విపరీతమైన జ్వరం , కళ్ళె దగ్గు తో అతను బాధపడటం కుటుంబసభ్యులందరూ చూడలేకున్నారు .

ప్రేమ కూతురు సుమతి, క్రొత్తగా కొన్న జ్వరమానినితో ఎప్పటికప్పడు తాతగారి జ్వరతీవ్రత నమోదు చేస్తున్నది.ప్రేమ భర్త మాధవకు అటువంటి ఖరీదైన పరికరాలు అనవసరంగా కొనడం యిష్టముండదు. నుదిటిపై వేడి, చేతిలో నాడి చూసి ఆరోగ్యం అంచనావేయాలని అతడనుసుంటాడు. “క్లిష్టసమయాల్లో జ్వరమానిని చాలా అవసరమని , సరియైన జాగ్రత్తలు తీసికోవచ్చని , వైద్యుని దగ్గరకు మనం రోగిని తీసికొని వెళ్ళేటప్పుడు డాక్టరుగార్కి అంచనాలతో కాకుండా , ఆయా సమయాల్లో ఆరోగ్యస్థితి హెచ్చుతగ్గులు తెలియజేయపచ్చని” సుమతి అభిప్రాయం. తమ్ముడు గణేషు, అక్క సుమతిని వెక్కిరిస్తూ , వేళాకోళం చేస్తాడు. ప్రేమ మాత్రం 16 సంవత్సరాల తన బిడ్డ సుమతి తీసికొంటున్న చర్యలను మెచ్చుకుంటూ, గర్వపడుతుంది.


వారినోటా వీరివోటా వింటూ, ప్రేమ వయసుమళ్ళిన తన మామగార్కి ' కరోనా ' వ్యాధి సోకినట్లు అనుమానపడింది. ఆమె ఒక పనిమనిషిగా



పనిచేస్తున్నది. మాధవ ఓ బట్టలషాపులో దర్జీగా పనిచేస్తున్నాడు . వారి కుటుంబానికి ఆర్థిక స్తోమత తక్కువ. ఒక చిన్న గది, ఒక వరండా, చిన్న వంటగది, ఆనుకొని స్నానాలగది, వాడుకస్థలం అక్కడే -- మాధవజంట,ఇద్దరుపిల్లలు , అతని తల్లిదండ్రులు వెరసి -- ఆరుగురు నివాసం. ఆ యింటి ఎదురుగా చిన్న దారి, ఆ దారిలో నిల్చిననీరు, కొద్ది దూరంలో దోమలస్థావరంగా బకింగ్ హామ్ కాలువ, అక్కడే వీరికి మరుగుదొడ్డిగా సన్నని దీర్ఘచతురస గది వున్నాయి . ప్రేమ వాళ్ళ సోదరుని యింటి వద్దయితే నాలుగు కుటుంబాలకు కలసి ఒకే మరుగుదొడ్డి వుంది .


ఈ కుటుంబ ఆదాయం అంతంతమాత్రం. చేతిలో వున్నదంతా ఖర్చయిపోయింది. దాచుకున్న పైకం ఆరు మాసాలకే సరిపోయేట్లుంది. కరోనా వ్యాధిగ్రస్తునికయ్యే ఖర్చు భారీగా వుంటుంది. ఆలోచిస్తూ తమ స్థితిగతులు అంచనా వేసుకుంది ప్రేమ. వైద్యశాలలో వుంచాలంటే ఖర్చు భరించగలమా? ప్రభుత్వ వైద్యశాలలో అయితే వైద్యఖర్చులుండవు. కాని, ఇతర ఖర్చులు భరించాల్సివుంటుంది.

వైద్యశాలకు వెళ్ళడమెలా? అంబులెన్సు వారిని పిలిస్తే వస్తారు. కాని, తమలాంటి పేదవారిని చూసి చిరాకుపడతారు. ప్రేమకు తెల్సిన ఓ మామ్మగారు ఫోన్ చేస్తే అంబులెన్సు వారొస్తారు. "తాము కూడా వారిని



పిల్చి మామయ్యను ప్రభుత్వ ఆసుపత్రికి తీసికొనివెళ్ళినా, అతనికి అన్ని సమయాల్లో ఆహారం అందించగలమా? ఆసుపత్రిలో ఆహార సదుపాయం చేయరేమో? ఆ మామ్మగారూ ఆసుపత్రి వారిచ్చినవిగాని, కేంటినువిగాని తినడం లేదని ఇరుగుపొరుగు వారు అంటుంటే విన్నది. తను చూడలేదు. ఆమె మా అత్తగారు కాదుకదా!" అని స్థిమితపడి కాసింత ఊపిరి పీల్చుకుని, మళ్ళీ ఆలోచనలోపడి "ఆసుపత్రికి బస్సు సదుపాయం కూడా లేదు." అనుకుంది.

"మామయ్య గార్కి కరోనా వ్యాధి కాదేమో? ఆయనకు సంవత్సరంలో నాలుగైదు పర్యాయాలు జ్వరం, దగ్గు వస్తూవుంటాయి. ప్రస్తుతం జ్వరం 100 డిగ్రీ ఫారన్ హీట్ గా వుంది." ఆలోచనలో పడింది ప్రేమ. ప్రేమకు పరిచయమున్న డా. సుందరి గారితో ఫోన్ లో మాట్లాడింది. ఆమె ఓపికగా ప్రేమ చెప్పిన లక్షణాలు విని -- "వెంటనే, మీ మామయ్య గార్ని ఆసుపత్రికి తీసికొని వస్తే, కోవిడ్ టెస్ట్ తప్పనిసరిగా చేయాలి. ఈరోజు ఆసుపత్రిలో చేర్చనక్కరలేదు. ఒకరోజు చూద్దామంటూ, మరోరెండు ముఖ్యవిషయాలున్నాయ"ని చెప్పింది. ఒకటి, మీ మామయ్య గారికి యీ వ్యాధి ఎవరినుండి సంక్రమించి వుంటుందో వారి వివరాలు తెలపాలి. రెండు, ఫలితాన్నిబట్టి 'హోం ఐసొలేషన్'లో చేర్చవలసి వుంటుంది." అని తెలియజేసింది.



డాక్టర్ మేడమ్ చెప్పాక ప్రేమ కాసేపు ఆలోచిస్తూ, 'హోం ఐసొలేషన్' అంటే ఏమిటో తెలుసుకుందామని మరల డా. సుందరి గారికి ఫోన్చేసి అడిగి, ఆమె చెప్పిన విషయాలు, వివరంగా ఒక పేపరుపై వ్రాసుకుంది ప్రేమ. ఆమె అత్తగారికి తీసికోవలసిన జాగ్రత్తలు చెప్పింది. ముసలామె ఏమి అర్ధంచేసికుందోగాని, ఆమె చిన్నతనంలో సోకిన మశూచి(స్మాల్ పాక్స్) శరీరమంతా ఏర్పడినప్పటి రోజులు, తీసికొన్న జాగ్రత్తలను నెమరువేసుకుంది. అంటువ్యాధి ప్రబలం కాకూడదని గ్రహించి, ముందుజాగ్రత్త చర్యలుగా కుటుంబసభ్యులంతా ఆలోచించి ఈ నిర్ణయాలు తీసుకున్నారు: మాధవ ఒక్కడే పెద్దాయన బాగోగులు చూడాలి. ప్రేమ యింటిపనులు, పెద్దాయనకు సదుపాయాలు చూడటం చేయాలి. సుమతి వంటపనులు, ముసలవ్వకు మందులు యివ్వడం చేయాలి. గణేష్ యింట్లో వస్తువులు శుభ్రంచేయడం, సర్దిపెట్టటం చేయాలి.

తీసికున్న చర్యలు:

1) పెద్దాయనను గణేషు, మాధవ ముందు వరండా గదికి మార్చారు. ఓ కుండతో నీరు, సబ్బు, దుమ్ము ధూళీ తుడుచుటకై తడిగుడ్డ వుంచారు. పెద్దాయన తలుపులు, కిటికీలు వేసి, తీసేటప్పుడు ఆయన మోచేతులు మాత్రమే ఉపయోగించాలని తెలియజెప్పారు. ఆయన చేతులు తాకిన ప్రతి ప్రదేశంలో సబ్బునీరుతో కడిగి, గుడ్డతో తుడవాలి. ఈ పనులు మాధవ చూసుకోవాలి.

2) తాతగారు వరండా గదిలోనే ఒంటరిగానే వుండాలి. మలమూత్రాలకు మాత్రమే బయటకు రావాలి. సుమతి చూసే జ్వరతీవ్రతను తగుదూరం



పాటిస్తూ మాధవ చూడాలి. తాతగారు తిరిగే మార్గాలను సుద్దతో వృత్తాలు గీసాడు గణేషు. ఈ చర్యలు ఒక్కరోజే చేసినా, జాగ్రత్తలు అవసరమన్నది ప్రేమ.

3) తండ్రి చర్యలను ఖండిస్తూ, మందలిస్తున్నాడు మాధవ. తండ్రి తాకిన ప్రతిచోటా, సబ్బుతోకడుగుతూ, శుభ్రంచేస్తున్నాడు.


4) తండ్రికిచ్చే ఆహారం, మందులూ మాధవే యిస్తున్నాడు. ఆహారం తీసికొన్న తర్వాత పాత్రలను తోమి కడిగి వేరుగా వుంచుతున్నాడు.

5) సందర్శకులనెవరినీ యింటికి రానీయటం లేదు. పొరుగింటి కావేరి వచ్చినా, ప్రేమ బయటకి వచ్చి, ఆమెతో దూరంలో నిలబడి మాట్లాడి పంపేది.

ఇలా కుటుంబసభ్యులందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని, ఇంకెవరూ చేయనివిధంగా నియమాలు పాటిస్తున్నారు.

ఇవి కాకుండా మిగిలిన కుటుంబసభ్యులందరికీ మరిన్ని బాధ్యతలు ఎవ్వబడ్డాయి. వారు తెలిసికొన్న చర్యలు, పాటించిన నియమాల ముఖ్యాంశాలు:

1) ఎప్పటికప్పుడు, వేరుగా తొట్టిలో నీరు, సబ్బు, తడిగుడ్డ వేరుగా వంటగదికి ఆవలభాగంలో వుంచే బాధ్యత గణేషుది.



2) ప్రతిరోజు రెండు పర్యాయాలు సుమతి యింటినంతటినీ, బకెట్ నీళ్లతో బ్లీచింగ్ పౌడర్, డెటాల్ తో నేలనే కాకుండా టేబిలు, మడత కుర్చీలు శుభ్రపరచాలి.

3) తడిపిన ఎవరి తువ్వాళ్ళు వారే దూరదూరంగా ఎండలో వేయాలి. ప్రేమ, పెద్దాయన వినియోగించిన బట్టలు ఉతికి ఆరేయాలి.

4) రక్షణ కవచాలవంటి మాస్కులు, అందరి గుడ్డలు, శుభ్రత, భద్రత బాధ్యత సుమతి చూడాలి.

తన భర్త సంపాదన కొద్దిపాటిదైనా, కాలం కలసిరాకపోయినా, ఏర్పాట్లన్నీ చేసి, ఉన్న వాటితోనే సర్దుబాటు చేసికొనే తత్త్వంగల్గి మెలగాలని ప్రేమ అందరికీ సూచించింది.

దూరదృష్టి గల సాధ్వి: ప్రేమ - కుటుంబ రక్షకురాలు

ఈ కథలు విలక్షణమైన దృశ్యాలను చిత్రీకరించడానికి మరియు మేము అందించే సమాచారాన్ని సందర్భోచితంగా చేయడానికి ఉద్దేశించబడినవి. దీని ద్వారా, ఇక్కడి విషయాన్ని సులభంగా నివేదించడం జరిగింది. శాస్త్రీయ ఖచ్చితత్వం కొరకు, దయచేసి వెబ్‌సైట్ లోని సంబంధిత ప్రతులను చూడగలరు.

